31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శనివారం,ఆగస్టు 15 ,2026 పేజీలు : 8

## 17న మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**-సుల్తానాబాద్ ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి )ఆగస్టు 14 :** ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.గతంలో మున్నెన్నడు లేని విధంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ఈనెల 17న రూ. 250 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఇతర ప్రజాప్రతినిధులచే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగే మంత్రుల బహిరంగ సభ స్థలిని ప్రజాప్రతినిధులు, -మిగతా 2లో

# సర్ ముగిసింది...
# సారోస్తున్నారు..!



**పెద్దపల్లి/కట్టా నరేందర్ సీనియర్ జర్నలిస్టు :**
భారత ఎన్నికల సంఘం తలపెట్టిన సర్ కార్యక్రమం మొన్నటితో ముగిసింది .కాబట్టి, ఇక పెద్దపల్లి బీ ఆర్ ఎస్ పార్టీకి ఓ..సారొస్తున్నరు.సర్ పని బిజీ షెడ్యూల్ తో ఆగిన గతంలోబీ ఆర్ఎస్ పార్టీ సభ్యత నమోదు ప్రక్రియ ప్రారంభం కానున్నది. ఈ సభ్యత్వ కార్యక్రమం కోసం ఇంచార్జ్ అని నియమించి తేదీలను ఖరారు చేసినప్పటికీ సర్ కారణంతో తమ పార్టీ పనిని పక్కన పెట్టింది.రాష్ట్రంలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిలను నియమించింది విధితమే.ఐతే పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి మాజీ కలెక్టర్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని పంపించారు.ఓదెల మండలానికి చెందిన వెంకటరామిరెడ్డి బాల్యం సుల్తానాబాద్ లో గడిచింది.ఉన్నత చదువులు వరంగల్ నుండి హైదరాబాద్ రాష్ట్రం ఉమ్మడి రాష్ట్రంలో అనేక చోట్ల కొలువులు చేసిన వెంకటరామిరెడ్డి సిద్దిపేట కలెక్టర్గా పనిచేశారు. ఆ సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు కలెక్టర్ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.ఆయనను అసెంబ్లీకి పంపించాలని ఉద్దేశంతో పెద్దపల్లి ఇన్చార్జిగా బీఆర్ఎస్ పార్టీకి ఇంచార్జిగా నియమించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇక్కడ ఇప్పటివరకు ఉన్న దాసరి మనోహర్ రెడ్డి పట్ల అటు పార్టీలో ఇటు ప్రజల్లో వ్యతిరేకత ఏర్పాటు పట్ల ఈ మార్పు జరిగింది అందులో భాగంగానే వెంకట్రామిరెడ్డి ఇన్చార్జి నియామకం జరిగిందని భావిస్తున్నారు.బీఆర్ఎస్ నాయకత్వం ఇన్చార్జిల నియామకం తర్వాత ఏబీఎన్ రాధాకృష్ణ సైతం ఇన్చార్జిలకే రేపు టికెట్లు అంటూ వ్యాఖ్యానించడం సంచలనం రేపింది.పెద్దపల్లి ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తన వ్యాపారం అంతా విద్యాసంస్థల వైపు దృష్టి కేంద్రీకరించడం పార్టీ కార్యక్రమాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న అభిప్రాయం -మిగతా 2లో



## ఇక స్మార్ట్‌గా రేషన్ కార్డులు

- ఆగస్టు 15న ప్రారంభం కానున్న డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ
- జిల్లా కేంద్రంలో మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- మండలానికి 13,728 స్మార్ట్ కార్డులు
- ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్








**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (14) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సాంకేతికంగా బలోపేతం చేసే దిశగా డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15న ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనుండగా, జగిత్యాల జిల్లా కేంద్రంలో మైనారిటీల సంక్షేమం మరియు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రి మహమ్మద్ హజారుద్దీన్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు అందజేయనున్నట్లు ఇబ్రహింపట్నం మండల తహశీల్దార్ -మిగతా 2లో

## మండల ప్రజావాణిని
## సమర్థవంతంగా నిర్వహించాలి

- ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి
- ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం
- రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 14 :** మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సీజనల్ పరిస్థితులు, వ్యవసాయం, మండల ప్రజావాణి కార్యక్రమం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ -మిగతా 2లో

## ఇంజక్షన్ వికటించి మహిళ మృతి

**-ఆర్ఎంపి పై పోలీసులకు ఫిర్యాదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 14 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పందిళ్ళ శ్రీనివాస్ ఇచ్చిన ఇంజక్షన్ వికటించి తనబిడ్డ అరుణ మరణించిందని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన చాతాని రాంరెడ్డి ఎల్లారెడ్డిపేట పోలీసులకు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.తన బిడ్డను ఎల్లారెడ్డిపేట హాస్పిటల్లో చూపెడుదామంటే ఆర్.ఎం.పి వైద్యులు శ్రీనివాసు తనకు ఇష్టమైనట్టు సిరిసిల్ల కరీంనగర్ వివిధ ఆసుపత్రులకు తింపి నాదని తన బిడ్డ మృతికి ఆర్ఎంపి వైద్యుడే కారణమని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఎస్సై రమేష్ గౌడ్ ను వివరణ అడగగా ఆర్ఎంపి వైద్యుడిపై ఇంకా కేసు నమోదు చేయలేదని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు,

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్ పి



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగష్టు 14 :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శుక్రవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.వేడుకలకు సంబంధించిన వేదిక, పరేడ్ నిర్వహణ, వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రజాప్రతినిధులు, ప్రెస్, అధికారులు తదితరులు కూర్చునే ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి ఎస్పీ వివరాలు తెలుసుకున్నారు. ఎస్పీ గారి వెంట ఎస్పీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రవి, ఆర్ఐలు మధుకర్, సురేష్, తహసీల్దార్ మహేష్ తదితరులు ఉన్నారు.

## వేడుకలకు సిద్ధమైన పరేడ్ గ్రౌండ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగష్టు 14 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో నేడు నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేడుకలకు హాజరయ్యే అధికారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారోద్దీన్ ఆవిష్కరించనున్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వేడుకలకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పోలీసు పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను సిద్ధం చేశారు.

## సర్ ముగిసింది..సారోస్తున్నారు..!!

**మొదటి పేజీ తరువాయి...** అధిష్ఠానంలో నెలకొన్నది.మొన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇది చాలా స్పష్టంగా కనిపించింది.పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 4,5 ఓట్లు కూడా రాలేదు,అంటే ఆ పార్టీ పనితీరు ఏ స్థాయిలో ఉందో అధిష్ఠానం ఒక అంచనాకు వచ్చింది. అందుకే పెద్ద పెల్లికి స్థానికుడైన వెంకట్రామిరెడ్డిని పెద్ద పెల్లికి పంపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.వెంకట్రామిరెడ్డి పెద్దపల్లికి ఇన్చార్జి నియమించినట్లు ప్రచారం జరగడంతో ఈ ప్రాంతానికి చెందిన పలువురు ఇప్పటికే మాజీ కలెక్టర్ను కాంటాక్ట్ లోకి వెళ్లారు. పెద్దపల్లికి ఆహ్వానిస్తూ ఆయనను కలుస్తున్నారు.కలెక్టర్గా మెదక్ జిల్లాలో నిర్మించిన అనేక ప్రాజెక్టులను సమర్థవంతంగా,సకాలంలో పూర్తి చేసిన ఘనత వెంకటరామిరెడ్డికి దక్కింది. దాంతోనే కేసీఆర్ దృష్టిని ఆకర్షించిన ఆయన్ని పెద్దల సభకు పంపించారు. ఇప్పుడు పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబెట్టేందుకే ముందస్తుగా తీసుకున్న కేసీఆర్ తీసుకున్న నిర్ణయమే వెంకటరామిరెడ్డికి ఇన్చార్జి బాధ్యతలుగా అభిప్రాయపడుతున్నారు..

# మండల ప్రజావాణిని...

**మొదటి పేజీ తరువాయి...**సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం ఎల్నినో పరిస్థితులు క్రమంగా పెరిగే అవకాశం ఉన్నందున రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 12 శాతం లోటు వర్షపాతం నమోదవుతోందని, రానున్న రోజుల్లో ఈ లోటు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కోటి 16 లక్షల ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే వరి సాగు కేవలం 1.20 లక్షల ఎకరాలు మాత్రమే తగ్గిందన్నారు. ప్రత్యామ్నాయ పంటలను 33 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని పేర్కొన్నారు. ఇంకా 49 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగడం సరైన పరిస్థితి కాదని, ఆగస్టు 7 తర్వాత కూడా మరో 10 లక్షల ఎకరాల్లో వరి సాగు విస్తరించిందని తెలిపారు.భూములను ఖాళీగా ఉంచకుండా రైతులను తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటికి నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో సాగు చేసే పంటలను రైతులు చేపట్టేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన నియంత్రణలు, పంటల సాగుకు సంబంధించిన సూచనలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 31 వరకు మొక్కజొన్న, సజ్జలు, పొద్దుతిరుగుడు, అలసంద, ఉలవలు, నువ్వులు, స్వల్పకాలిక కూరగాయల పంటలను సాగు చేయవచ్చని తెలిపారు. సెప్టెంబర్ 15 వరకు మాగి జొన్న, పెసలు, మినుములు, సెప్టెంబర్ 30 వరకు కంది, వేరుశనగ, ఆముదం పంటలను సాగు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. భూగర్భ జలమట్టాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఆగస్టు 17 నుంచి ప్రతి వారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలోనే మండల ప్రజావాణి నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన సన్నాహక శిక్షణను డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆగస్టు 16లోగా పూర్తి చేయాలని తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ ఐడీలు, యూజర్ గైడ్స్ అందజేయాలని సూచించారు. ప్రతి మండలానికి కనీసం ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రజావాణి నిర్వహణకు అవసరమైన సీటింగ్, కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు తదితర మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు. మండల ప్రజావాణి ప్రారంభంపై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులందరూ ప్రజావాణికి హాజరయ్యేలా సమాచారం పంపాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా పరిష్కరించబడిన సమస్యలు, విజయగాథలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సీజనల్ పరిస్థితులు, పంటల సాగు, మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మండల ప్రజావాణి విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని, ప్రజలకు విస్తృతంగా సమాచారం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇక స్మార్ట్‌గా రేషన్ కార్డులు

**మొదటి పేజీ తరువాయి...**వరప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం లోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,ఫకీర్ కొండాపూర్, యామాపూర్, వేములకుర్తి, బర్దిపూర్, ములరాంపూర్,ఎర్దండి,కోమటికొండాపూర్ ,వర్షకొండ, డబ్బ, ఎర్రాపూర్, ఇబ్రహీంపట్నం, అమ్మకపేట్, కేశాపూర్,కోజన్ కొత్తూర్ గ్రామలకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డులు ఇప్పటికే మండల కేంద్రానికి చేరుకున్నాయి. రేషన్ డీలర్లు తమ పరిధిలోని కార్డుల వివరాలను పరిశీలించి పంపిణీకి అవసరమైన ఏర్పాట్లలను అదికారులు పూర్తి చేశారు. మండలంలోని గ్రామాల వారీగా కార్డుల కేటాయింపును కూడా పూర్తి చేశారు. తహసీల్దార్ వరప్ర సాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభు త్వం సంక్షేమ పథకాల అమలు లో పారదర్శకత పెంచేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. మండలంలో మొత్తం 25 రేషన్ దుకాణాలు ఉండగా, 13,728 రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15న జిల్లా కేంద్రంలో జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభోత్సవం అనంతరం సంబంధిత రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన కుటుంబాలకు కార్డులను పంపిణీ కి ఎర్పాట్లు చేసినట్లు తెలిపారు.కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ అనుసంధానం, రేషన్ అర్హత వివరాలు డిజిటల్ రూపంలో నమోదై ఉంటాయని ఆయన వివరించారు. దీంతో నకిలీ కార్డులు, అనర్హుల పేర్లపై రేషన్ పొందే అవకాశాలు తగ్గి, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయన్నారు. రేషన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పెరగడంతో పాటు, భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల కోసం ఈ స్మార్ట్ కార్డులు ఉపయోగపడే అవకాశముందని,కార్డుల పంపిణీ సమయంలో లబ్ధిదారులు తమ ఆధార్ వివరాలు, కుటుంబ సమాచారం సరిచూసుకొని అవసరమైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో ప్రజా పంపిణీ వ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని, ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ సంస్కరణల్లో ఇది కీలకమైన ముందడుగుగా నిలుస్తుందని తహసీల్దార్ వరప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా అదికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో పంపిణీ చేస్తాం వరప్రసాద్ - తాహసిల్దార్ ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాలకు స్మార్ట్ రేషన్ కార్డులు మండలానికి చేరుకున్నాయి ఆగస్టు 15న అధికారికంగా పంపిణీ ప్రారంభం అనంతరం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంపిణీని ప్రారంభిస్తాం.మండలంలో మొత్తం 25 రేషన్ దుకాణాలు ఉండగా, 13,728 రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధంగా ఉంచాం.

## 17న మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**మొదటి పేజీ తరువాయి...** అధికారులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం స్థానిక వైశ్య భవన్ లో ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ, పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలను కనెక్టివిటీ చేసేందుకు డబుల్ బీటీ రోడ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ప్రధానంగా రూ. 100 కోట్లతో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి నుండి ఓదెల మండలంలోని గ్రామాల గుండా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబల్ బి టి రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. రూ.42 కోట్లతో సుల్తానాబాద్ నుండి జూలపల్లి మండలం పెద్దాపూర్ వరకు బిటి రోడ్డు విస్తరణ, నిర్మాణం, రూ.32 కోట్లతో కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం, మంగపేట చౌరస్తా నుండి ముత్తారం మండల కేంద్రం వరకు నిర్మాణం, అలాగే గర్రెపల్లి, పూసాల, ఎలిగేడు, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రాల్లో రోడ్ల అభివృద్ధితోపాటు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలాల్లో పలు బిటి రోడ్లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 14 :** సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్గా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ బాబుకు డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా పూర్తిస్థాయి అదనపు అప్పగించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన వై.రమేష్ బాబు శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు,14 :** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీ షీటర్ల ఫోటోలు వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ శ్యామ్ రాజ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జగిత్యాలకు మంత్రి అజారోద్దీన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 14 :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారోద్దీన్ హాజరుకానున్నారు. ఉదయం 9.30 గంటలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి మహమ్మద్ అజారోద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం పోలీస్ కవాతును తిలకించి, స్వాతంత్ర్య దినోత్సవ సందేశం ఇవ్వనున్నారు. వేడుకలకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు హాజరుకానున్నారు.

## జైన ఎత్తిపోతల పథకం పైపులైను లీకేజి

**-భారీ నీటి ప్రవాహంతో అన్నదాతల అవస్థలు**



**చురకలు విలేకరి,ధర్మపురి,ఆగస్టు 14 :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం జైన ఎత్తిపోతల పథకం పైపులైను పగలడంతో నీరు భారీగా ఎగిసిపడుతోంది. ఒత్తిడితో వందల అడుగుల ఎత్తులో ఎగసిపడటంతో పలువురు రైతులకు చెందిన వరి నారు మునిగిపోయింది. పొలాలకు చెందిన ఒడ్లు చేదిరిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ అయిందా... కావాలనే ఎవరైనా పైపు లైను ధ్వంసం చేశారా అన్న విషయం తెలియాల్సి ఉంది. గత రెండు రోజులుగా పైపులైన్ లీకేజీ అవుతున్నట్లు పలువురు రైతులు తెలిపారు. అధికారులు సత్వరమే చర్యలు చేపట్టి నీరు లీకేజి కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

# హామీల అమలుతో మోదీ ప్రభుత్వం విఫలం

**-వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనత కేంద్రానిదే**

**-సిపిఐ రాష్ట్ర కారదర్శి వర్గ నభ్యుడు చాడ వెంకట్ రెడ్డి**



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 14:** గత 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంతో పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంతో శుక్రవారం చాడ పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి వెంకట్ రెడ్డి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు రాత్రి, పగలు తేడా లేకుండా చదివి రాసిన నీట్ పరీక్ష లీకేజీ కావడంతో ఎంతో మంది విద్యార్థులు మృతి చెందడం కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు చెంపపెట్టు అని మండిపడ్డారు. వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసి లక్షలాది ఎకరాల భూములను కార్పోరేట్ సంస్థలకు మాల్, మార్ట్, నూపర్ బజార్ల పేరిట లీజులకు ఇచ్చి రైతు నోట్లో మట్టి కొడుతున్నారన్నారు. తమ హక్కుల కోసం పోరాటం చేసే రైతులపై లాఠీ చార్జీలు, కాల్పులు జరుపుతూ ప్రశ్నించే ప్రతి పక్షాల గొంతుకను నొక్కుతూ బిజెపి ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని ఆరోపించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్లను అమలులోకి తీసుకవచ్చి దేశ వ్యాప్తంగా కూలీ పనిచేసుకునే కార్మికుల పొట్టన కొట్టేలా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి పక్ష నాయకుల నమస్యలను లేవనెత్తకుండా కేంద్ర ప్రభుత్వ నాయకులు చర్యలు చేపడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సేవకులు అసెంబ్లీ, పార్లమెంట్లకు ఎన్నిక కావడంలేదని డబ్బున్న భక్షకులే ఎన్నికై దేశాన్ని దోచుకుం టున్నారన్నారు. దేశ వ్యాప్తంగా 6,256మంది ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు కావడమే దీనికి ఉదాహరణ అని చెప్పవచ్చున న్నారు. నైజాం రాజ్యం అధికారం తొలగిపోవాలని కోరుతూ ఎందరో నాయకులు త్యాగాల పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి 1948 సెప్టెంబరు 17 న నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాడడమే సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో మోడీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ నమావేశంలో రాజన్న సిరిసిల్లా జిల్లా సిపిఐ కార్యదర్శి మంద నుదర్శన్, జగిత్యాల జిల్లా సీపీఐ కౌన్సిల్ సభ్యుడు వెన్న మహేష్,జిల్లా కార్యవర్గసభ్యుడు మహ్మద్ అక్రమాలిక్ ఉన్నారు.

# ప్రభుత్వం పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

**-పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మెన చిన్నయ్య**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (14) :** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులు గత మూడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పే రివిజన్ కమిషన్ పీఆర్సి నీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మెన చిన్నయ్య శు క్రవారం అన్నారు. పీఆర్‌టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జగిత్యాలజిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో నిర్వహించిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,అలాగే 2003డీఎస్సీ ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ సౌకర్యాన్ని వర్తింపజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రధానడిమాండ్ల సాధనకోసం సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు తిరుపతి నాయక్, మహేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ మహిళలకు ఉచిత ఆటోమేటిక్ కుట్టు మెషీన్లు

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. గణేష్**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (14) :** తెలంగాణ ప్రభుత్వం బీసీ మహిళలను ఆర్థికంగా స్వావలంబ నగా తీర్చిదిద్దే లక్ష్యంతో టైలరింగ్ ఆధారిత స్వయం ఉపాధి కోసం ఉచిత ఆటోమేటిక్ కుట్టు మెషీన్లు పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నట్లు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ సిహెచ్ గణేష్ తెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ బీసీ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి కోసం రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1,000 కుట్టు మెషీన్ల చొప్పున పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కో కుట్టు మెషీన్ విలువ రూపాయలు 12 వేలు కాగా, 100 శాతం సబ్సిడీతో అర్హులైన లబ్ధిదారులకు అందజేయనున్నారని ,అర్హులైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పేదలు, నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథ మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు వైట్ రేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉండాలని, అవి లేని పక్షంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలలోపు ఉండాలని, వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఆధార్ కార్డు తప్పనిసరి కాగా, ఒక కుటుంబానికి ఒక కుట్టు మెషీన్ మాత్రమే మంజూరు చేయబడుతుందని వెల్లడించారు. టైలరింగ్ నైపుణ్యం ఉన్న మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. దరకాస్తులు చేసుకోవలనీ ఎంపిడిఓ సుచించారు.

## శిక్షణ పొందుతున్న ట్రైయినీ డిప్యూటీ తహసీల్దార్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో తహసిల్ కార్యలయం లో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మగ్గిడిగ్రామానికి చెందిన దాస గంగాధర్ ఇబ్రహీంపట్నంలో శిక్షణ పొందుతున్నారు.గ్రూప్-2లో102ర్యాంకు సాధించి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైన గంగాధర్ ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్ డిప్యూటీ తహసీల్దార్ విధులు,బాధ్యతలపై శిక్షణ ఇస్తున్నారు.నెల రోజులపాటు శిక్షణ పొందనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.దాస గంగాధర్ గ్రూప్-4లోఎంపికై నిజామాబాద్ డీటీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేసి గ్రూప్-2 పరీక్షలు రాసి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైనట్లు చెప్పారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజన తనిఖీలు





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని ఎర్దండి, ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని ఒడ్డెర కాలనీ పాఠశాలలో శుక్రవారం ఎంపీడీఓ సీహెచ్ గణేష్ , ఎంపిఓ రామకృష్ణ రాజు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, బోధన విధానం, పాఠశాలలో అందుబాటులో ఉన్న సరకుల నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం పరిశుభ్రంగా, నాణ్యమైనదిగా ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, తరగతి గదుల నిర్వహణ, పాఠశాల వాతావరణంపై ఆరా తీశారు.అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని గ్రామ కార్యదర్శికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లెడ గంగాధర్, గ్రామ కార్యదర్శులు రామకృష్ణ, నిరోష, ఉపాధ్యాయులు సంబంధిత శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసి సంఘటన్ సృజన్ అభియాన్ ఛైర్మన్‌కు సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 14 :** పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో నింపుకుని, కాంగ్రెస్ జెండాను భుజాన మోస్తూ,కష్టకాలం లోనూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ ముందుకు సాగుతున్న గంప వేణుగోపాల్ ను ఇటీవలే టీపీసీసీ (ఎస్ఎస్ఏ) - సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా శుక్రవారం మెట్ పల్లి మండల వెంపేట్ గ్రామానికి చెందిన సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఇందులో యువ నాయకులు మ్యాదరి శివాగ్ని,మగ్గిడి నందు, వంగనూర్ శివకుమార్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకుడు మల్లె సునీల్, ఎన్ఆర్ఐ యువ నాయకుడు సూర్య రోహన్ దత్త తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ కోర్టులో కేసు దాఖలు ప్రక్రియకు ఆర్థిక సాయం

**-పరిహారం కేసు వేయడానికి ఎన్నారై వ్యాపారవేత్త ఆకునూరి శంకర్ మద్దతు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 14 :** సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గల్ఫ్ కార్మికుడి కుటుంబానికి పరిహారం అందేలా కోర్టులో కేసు దాఖలు చేసేందుకు అవసరమైన ధ్రువపత్రాల అటెస్టేషన్, కోర్టు ఖర్చుల కోసం ప్రవాస భారతీయ వ్యాపారవేత్త ఒకరు రూ.40 వేల ఆర్థిక సహాయం అందించారు. జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గుర్రం మహేష్ ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లాడు. సౌదీకి చేరుకున్న 45 రోజులకే, 2023 జూలై 6న అల్ హసా, హెుఫూఫ్ ప్రాంతంలో సైకిల్‌పై వెళ్తుండగా కారు ఢీకొనడంతో మృతి చెందాడు. మహేష్ మృతి తర్వాత ఆయన కుటుంబానికి రావాల్సిన పరిహారం కోసం న్యాయపరమైన చర్యలు చేపట్టేందుకు అవసరమైన సహాయం కోరుతూ ఆయన భార్య పూజారాణి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణికి వచ్చారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న ప్రవాస భారతీయ వ్యాపారవేత్త ఆకునూరి శంకర్ స్పందించి, పరిహారం కేసు దాఖలు చేయడానికి అవసరమైన ఖర్చుల కోసం రూ.40 వేల చెక్కును పూజారాణికి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, సీఎం ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్ కర్రి పద్మారాణి, జిఏడి అధికారి ఇ. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి,జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 14 :** దేశభక్తి,జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణం లోని అంగడి బజార్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని రాయికల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.పట్టణ ప్రజలకు జాతీయ జెండాలను వితరణ చేసి ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేలా అవగాహన కల్పించారు. దేశంలో ఐక్యతను దెబ్బతీయడానికి నానా రకాలుగా ప్రయత్నిస్తున్నారని వారి కుటిల ప్రయత్నాలను భారత యువత అడ్డుకొని దేశ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ టి. మనోహర్, వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంప ఆనందం, కౌన్సిలర్ లు పల్లికొండ గంగాధర్,పుర్రె శ్రీధర్, కూనారపు మానస,వేముల మౌనిక, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, ఆర్యవైశ్య సంఘంసభ్యులు ఎలుగందుల సత్యనారాయణ,వీరేశం, జగన్మోహన్, లింగ శ్రీను,లక్ష్మీనారాయణ, శివకుమార్ ,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు,తోపారపు సురేష్,కూనారపు భూమేష్, మైనార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**-రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్**



**చురకలు విలేకరి, రాయికల్ ఆగస్టు 14 :** పరిసరాల పరిశుభ్రత తో పాటు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలో తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త, ప్రత్యేకమైన సంరక్షణ చెత్త వేరు వేరు చేయుట గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణములోని బైపాస్ రోడ్ శివాజీ విగ్రహం నుండి పటేల్ విగ్రహం వరకు డివైడర్లలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి. మనోహర్, వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య, కౌన్సిలర్ లు భుక్యా రాకేష్ నాయక్,కూనారపు మానస,వేముల మౌనిక,పల్లికొండ గంగాధర్,పుర్రె శ్రీధర్,మేనేజర్ వెంకటి,నాయకులు తురగ శ్రీధర్, మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు,తోపారపు సురేష్,కూనారపు భూమేష్,మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల కోసం "ఋతుక్రమ శుభ్రత నిర్వహణ"



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 14:** మెట్ పల్లి మండలంలోని వెల్లుల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బాలికల కోసం "ఋతుక్రమ శుభ్రత నిర్వహణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కొండ కనకతార ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యాధికారి కనకతార మాట్లాడుతూ పాఠశాలలో చదివే బాలికలు నెలసరి పీరియడ్స్ వచ్చినప్పుడు పాఠశాలకు కొద్ది రోజులు గైర్హాజర్ అవుతున్నారని , దీన్ని అరికట్టడానికి "శానిటరీ నాప్కిన్స్" పాఠశాలలోనే అందిస్తూ గర్ల్ ఫ్రెండ్లీ టీచర్ ఆధ్వర్యంలో "మెన్స్ట్రువల్ హైజిన్ మేనేజ్మెంట్ కార్నర్ "ను ఏర్పాటు చేయడం బాలికలకు ఎంతో ఉపయోగకరమని,ప్రతి విద్యాసంస్థలో ఇటువంటి కార్నర్ లు ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమలో మండల వైద్యధికారి ఆంజిత్ రెడ్డి,సర్పంచ్ గూడూరి తిరుపతి,ఉపసర్పంచ్ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, కమిటీ చైర్మన్ లక్ష్మి,జీపీఓలు నాగరాణి,రాజేశం,ఏఎన్ఎమ్లు సువర్ణ,ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మంథనిలో మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**-త్వరలో 'అలై బలై' కార్యక్రమం నిర్వహిస్తామన్న ఆసంపల్లి శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి,మంథని, ఆగస్టు 14 :** మంథని పట్టణంలోని బి.ఎస్. బ్యాంకెట్ హాల్ లో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ అధ్యక్షతన మాదిగల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాదిగ మహాశక్తి కోర్ కమిటీ సభ్యులు ఆసంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మాదిగలు విద్య,ఆర్థిక,రాజకీయ రంగాలలో ఇంకా అనేక రంగాల్లో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలు చైతన్యవంతులు కావాలని, "మన ఓటు మనదే" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా మాదిగలకు అవకాశాలు ఇవ్వని పార్టీలను ఓడించే దిశగా సమాజం నడవాలని అన్నారు. మాదిగలు సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్నామని, అందరం ఒక్కటిగా ఉండి మన బలాన్ని మన అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో గ్రామ పంచాయతీ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు మాదిగల ఓటు మాదిగ అభ్యర్థికే పడేలా సమాజాన్ని మేల్కొల పడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. త్వరలో మంథనిలో 'మాదిగల అలై బలై' కార్యక్రమాన్ని నిర్వహించి మన బలాన్ని చాటుతామని,ఆ కార్యక్రమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల గట్టయ్య, కన్నూరి రాజబాపు,మంథని లక్ష్మణ్, కన్నూరి బాపు,వేల్పుల పోషం, బూడిద తిరుపతి,కాసిపేట సాంబయ్య, దేవల్ల విజయ్,కొయ్యల రాజమల్లు, కరుణ కృష్ణ,మంథని లింగయ్య, శ్రీకాంత్,రమేష్,బానేష్,శేఖర్, ప్రభాకర్, రమేష్, రామన్న, రాజేశ్వర్, ఓదెలు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు ,శీను బాబులకు ధన్యవాదాలు





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మహదేవ్ పూర్)14 ఆగస్టు :** కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షులుగా కటకం అశోక్ కు మండల శాఖ అధ్యక్షునిగా నియమించినందుకు శ్రీధర్ బాబు మరియు శీను బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని సర్పంచ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అశోక్ ఎన్నికైన సందర్భంగా ఎడపల్లి గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.కటకం అశోక్ ని మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గౌరవ దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గౌరవ దుద్దిల్ల శ్రీను బాబు కి ప్రత్యేకంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కటకం అశోక్ గారు కృషి చేస్తారని వారు ఆకాంక్షించారు.కటకం అశోక్ నాయకత్వంలో మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని, పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కటకం అశోక్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు ఈ బాధ్యత అప్పగించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకి మరోసారి మా గ్రామం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్.జి.త్రీ,ఎ.పి.ఎ.ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే




చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 14 : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల నుండి పలువురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు నిర్వహించు సింగరేణి ప్రధాన వేడుకల్లో భాగంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఐఏఎస్ చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు రామగుండం-3 ఏరియా నుండి ఓ.సి.పి-1 ఉపరితల గనిలో డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆశిష్ కుమార్ సాను, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఎ.ఎల్.పి. గనిలో మల్టీ జాబ్ వర్కర్ గా పని చేస్తున్న జీదులరాజ్‌కుమార్, ఎంపికయ్యారు.అదేవిధంగా సెంటినరీ కాలనీలోని జి.యం.కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించు ఏరియా స్థాయి వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గార్ల చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు ఓసిపి-1లో ఎలక్ట్రీషన్ గా పనిచేస్తున్న నరేడ్ల శ్రీనివాస రావు, జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కొత్తూరి రమేష్,ఓసిపి-2 లో ఇ.పి ఫిట్టర్‌గా పనిచేస్తున్న మద్దెర్ల నర్సింగం, డ్రిల్ ఆపరేటర్‌గాపనిచేస్తున్న పొనగంటి సురేందర్,ఏ.ఎల్.పి. గనిలో ఎస్.డి.ఎల్ /ఎల్.హెచ్.డి ఆపరేటర్ గా పనిచేస్తున్న నెల్లి హరీష్,ఫిట్టర్‌గా పనిచేస్తున్న జి. శంకర్,సి.హెచ్.పి.లో ఇంచార్జ్ ఫోర్ మెన్ ఎలక్ట్రికల్‌గా పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వారికి జి.యం.లతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

# రోడ్డుపైకి వచ్చిన తుమ్మ చెట్టు కొమ్మలు తొలగింపు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, ఆగస్టు 14 :** కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్లాంనగర్ నాలుగో వార్డులో రోడ్డుపైకి వచ్చిన తుమ్మ చెట్టు కొమ్మలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తో చర్చించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సర్పంచ్ ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది శుక్రవారం చెట్టు కొమ్మలను తొలగించారు. పనులను ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్ దగ్గరుండి పర్యవేక్షించారు. సమస్య పరిష్కారంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# నిర్మల్ చోరీ కేసుల్లో ఐదుగురి అరెస్టు




**చురకలు ప్రతినిధి,నిర్మల్,ఆగష్టు, 14 :** నిర్మల్ జిల్లా కేంద్రంలో చోరీ యత్నం కేసుల్లో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ సమ్మయ్య తెలిపారు.బర్కత్ పురలో ఇంటి తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన అబ్దుల్ సమీర్,మహమ్మద్ రెహాన్,సయ్యద్.జిషాన్,సయ్యద్.ఆరీఫ్‌తో పాటు బాగులవాడలో చోరీకి యత్నించిన సురేష్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.నిన్ను నిందితులనుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 14 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక హరిహర క్షేత్రం మల్లన్న గుట్ట యందు గల రమా సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం పండితులు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ,మురళీధర్ రెడ్డి దంపతులు ప్రతిష్టాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి మహిళలు పాల్గొని విష్ణు సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. రమా సహిత సత్యనారాయణ స్వామి వారి కళ్యాణాన్ని చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందారు. అనంతరం మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి సామల.వేణుగోపాల్ రెడ్డి,గురు స్వాములు మూర్తి, యువరాజ్ శంకర్, హరీష్ గంగాధర్ పాల్గొన్నారు.

# ఉన్నత విద్యే లక్ష్యంగా ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలి




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి)ఆగస్టు 14 :** ప్రతి విద్యార్థి ఉన్నత విద్య లక్ష్యంగా చదవాలి అని రూరల్ ఎస్సై శ్వేతా అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రి కళాశాల నందు విద్యార్థులకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం నందు కోఆర్డినేటర్ దయా అరుణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత విద్య, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్షిపులు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వినియోగం, టోల్ ఫ్రీ నెంబర్స్ - 112, 1098, 181, 14567, 155326, 15100 సేవల వినియోగం, పరిసరాల పరిశుభ్రత, భేటీ బచావో భేటీ పడావో యొక్క ముఖ్య ఉద్దేశం తదితరాల అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రూరల్ ఎస్సై శ్వేత, ప్రిన్సిపాల్ డా.కె. లక్ష్మీ నరసయ్య, డా. పురుషోత్తం, బి. మురళి, డా. ఎ. నారాయణ,డా.శుక్ర్ హైమద్, మారుతి, కానిస్టేబుల్స్ - ఏలీయా, సతీష్, రమేశ్ నాయక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోకా పంచనామా రిపోర్టు ఇవ్వడం లేదు

**- తాసిల్దార్ పై సర్పంచ్ ఆరోపణ**



**చురకలు ప్రతినిధి,మంథని, ఆగస్టు 14 :** మంథని మండలం గాజులపల్లి గ్రామ శివారులోని రోడ్డును కొందరు ఆక్రమించుకుంటున్నారని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కారెంగుల సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గాజులపల్లి గ్రామానికి చెందిన గుమ్మనూరు శివారు సర్వేనెం.209లో ఉన్న భూమిలో గత100 సంవత్సరాలుగా రోడ్డు ఉందని తెలిపారు.రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటడం జరిగిందని చెప్పారు. అయితే ఇదే గ్రామానికి చెందిన చెకినాల శ్రీనివాస్ ఆ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు.ఈ విషయంపై మంథని తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన అనంతరం సర్వేర్, ఆర్ఐ,జిపిఓ,సర్పంచ్ సంయుక్తంగా మూడు రోజులక్రితం పంచనామా చేసినప్పటికీ ఈ మొఖా పంచనామ రిపోర్టు ఇవ్వనని తాసిల్దార్ పేర్కొకుంటున్నాడని ఆయన అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మోకా పంచనామా రిపోర్టును తాసిల్దార్ ద్వారా తక్షణం ఇప్పించాలని, రోడ్డును ఆక్రమించుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సుధాకర్ కోరారు.లేనిపక్షంలో గ్రామస్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పొలం బడిపై రైతులకు అవగాహనా



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 14 :** మండలంలోని కేసిఆర్ తండా గ్రామంలో శుక్రవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం సంస్థ (ఆత్మ) లో భాగంగా పొలంబడి కార్యక్రమాన్ని మండలవ్యవసాయధికారి దీపిక ఆధ్వర్యం లో నిర్వహించారు.ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి దీపిక మాట్లాడుతూ పొలం బడి కార్యక్రమంలో 25మంది రైతులని ఎంపిక చేసి వారికీ వ్యవసాయంలో చేపట్టవలసిన మెళకువల గురించి అవగాహనా కల్పించారు.వరి పంటపొలాలను సందర్శించి వరిలో ప్రస్తుతం చేపట్టవలసిన జాగ్రతల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్,గ్రామ రైతులు ఉన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కేసు ఉపసంహరించుకోవాలి

**-హుజూరాబాద్‌లో జర్నలిస్టుల, ప్రజా సంఘాల ధర్నా, రాస్తారోకో**

**-అంబేద్కర్ చౌరస్తాలో హోరెత్తిన నిరసన**

**-జర్నలిస్టుల ఆందోళనకు ప్రజాసంఘాలు, బీఆర్ఎస్ మద్దతు**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 14 :** హుజూరాబాద్ పట్టణంలోని జర్నలిస్టుల నివేశన స్థలాల అంశంపై కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డి కోర్టులో దాఖలు చేసిన కేసును తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్‌చేస్తూ హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. స్వామిరెడ్డి వైఖరిని నిరసిస్తూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ ఆందోళన కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు,బీఆర్ఎస్ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి కాయిత రాములు,కామని రవీందర్ మాట్లాడుతూ...జర్నలిస్టులు గత రెండు దశాబ్దాలుగా నివేశన స్థలాల కోసం అలుపెరగని పోరాటం చేశారని, చివరకు గత ప్రభుత్వ హయాంలో కేసీ క్యాంప్లో జర్నలిస్టులకు నివాస స్థలాలు కేటాయించారని, కొందరు ఇళ్ళు కూడా మునిసిపాలిటీ అనుమతిత నిర్మించుకు న్నారని తెలిపారు. సమస్య పరిష్కారం ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తూ తనకు సంబంధం లేని ఈ అంశంలో జర్నలిస్టుల స్థలాలపై న్యాయస్థానంలో కేసు వేయడం దుర్మార్గమని మండి పడ్డారు.జర్నలిస్టులకు నివాస స్థలాలు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందని, చట్టబద్ధంగా రెవిన్యూ శాఖ పట్టాలు అందజేసిందని ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని స్పష్టం చేశారు. జర్నలిస్టులు సమాజ హితం కోసం పనిచేస్తున్నారని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తక్షణమే జోక్యం చేసుకుని, సమస్యను సామరస్యంగా పరిష్కరించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఆలపించిన గీతాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రజాసంఘాల నేతలు చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, దేవసాని ప్రియదర్శిని, తునికి సమ్మయ్య, సందెల వెంకటేష్, మాడుగుల ఓదెలు, గద్దం విశాల్,కౌన్సిలర్లు గందే శ్రీనివాస్ , వర్ధినేని రవీందర్రావు, బిఆర్ఎస్ నాయకులు ప్రతాప తిరుమల్ రెడ్డి, అపరాధ ముత్యం రాజు, అకినపల్లి శిరీష, కొలిపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**-26 వ వార్డు లో ఉచిత వైద్య శిబిరం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 14 :** హుజూరాబాద్ పట్టణం లోని 26 వ వార్డులో చెల్పూరు పిహెచ్సి మామిండ్ల వాడ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్లు, సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక పాత వెంకటేశ్వర టాకీస్ లో సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించి, వర్షాకాలం సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి చుట్టూ ప్రక్కల చెత్త చెదారం లేకుండా చూడడం పరిసరాలు శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని డాక్టర్ జరీనా సూచించారు. మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధుల పట్ల సూచనలు ఇవ్వడంతోపాటు బీపీ, షుగర్ టెస్టులు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వార్డు లోని 35 మందికి పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య, హెల్త్ అసిస్టెంట్లు వసంత,సత్తయ్య,ఆశ కార్య కర్తలు అలివేణి,భాగ్యలు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి భారీగా చేరికలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14 :** సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల పలు గ్రామాలకు చెందిన మహిళలు, యువకులు, ప్రజలు శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీలో భారీగా చేరారు.ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మజీద్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమకారులు, సింగరేణి కార్మికులు, ఆటో కార్మికులు, నిరుద్యోగులు, నేరెళ్ల బాధితుల పక్షాన పోరాడుతూ వారికి న్యాయం చేయాలనే లక్ష్యంతో అనేక ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు.కవిత ప్రతిపాదిస్తున్న పాంచజన్య పథకాలు,



ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు.దాదాపు 50 మందికి పైగా మహిళలు, యువకులు, ప్రజలు పార్టీలో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2029లో తెలంగాణకు కల్వకుంట్ల కవితను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. కవిత ఆశయాలు, పాంచజన్య సూత్రాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేయాలని మజీద్ కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్వాడి దేవరాజు, సయ్యద్ జావిద్, కదిరే రేణుక, లాస్య, అశోక్, బైరి రాజేష్, కొర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరిపై దాడులను సహించం

**-మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మేడగోని రాజమౌళి గౌడ్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 14 :** విలేఖరులపై దాడిని అసలు సహించబోమని, నిత్యం నిఘా దిన పత్రిక మంథని రిపోర్టర్ ఎగోలపు సంతోష్ గౌడ్ పై జరిగిన దాడిని మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మేడగోని రాజమౌళి గౌడ్ తెలియజేశారు. శుక్రవారం డివిజన్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 5:10 గంటలకు అంబేద్కర్ చౌరస్తా సమీప ప్రాంతంలో బోయింపేటకు చెందిన నాయిని సంతోష్ అనే వ్యక్తి అకారణంగా మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మండల కమిటీ కన్వీనర్ అయినటువంటి, నిత్యం నిరుపేద జర్నలిస్ట్ అయినటువంటి ఎగోలపు సంతోష్ గౌడ్‌పై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసేటువంటి విలేకరులకే రక్షణ లేకపోతే, వారు ప్రజా సమస్యలను ప్రభుత్వం దగ్గరికి, ప్రభుత్వం ఇచ్చేటువంటి సంక్షేమ పథకాలను ప్రజల దగ్గరికి ఎలా చేరవేస్తారు? అని రాజమౌళి ప్రశ్నించారు. ఈలాంటి చర్యలు భవిష్యత్తులో జరుగకుండా చట్టపరంగా పోలీసులు వెంటనే విలేకరిపై దాడి చేసిన నాయిని సంతోష్ ను అరెస్ట్ చేసి, నాన్ బెయిలబుల్ కేస్ కింద బుక్ చేసి, అతన్ని రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జర్నలిస్టులము అహింసా పద్ధతిలో సత్యాగ్రహాన్ని దృష్టిలో పెట్టుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందించాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఆగస్టు 14 :** ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందించాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ అన్నారు.కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ మున్సిపాలిటీలోని అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వర్షపు నీటి నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలోని అన్ని విభాగాలకు సంబంధించిన విధుల్లో ఎలాంటి జాప్యం లేకుండా, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వి.రాఘవేంద్ర,మేనేజర్,టీపీఓ,ఏఈ, జేఏఓ,ఆర్ఓ,ఎస్ఐ,వార్డు ఆఫీసర్లు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్ల యుగం నుంచి డిజిటల్ తరంగం వరకు ఆంధ్రప్రభ ప్రత్యేక స్థానం

**-తెలుగు అక్షర ప్రభ : ఎనిమిదిన్నర దశాబ్దాల 'ఆంధ్రప్రభ' సజీవ ప్రస్థానం**
**-ఆగస్టు 15, 1938 ఆంధ్రప్రభ ఆవిర్భావ దినం**







**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

తెలుగు పత్రికారంగ చరిత్రలో కొన్ని పత్రికలు కాలంతో పాటు నడుస్తాయి; మరికొన్ని కాలగమనానికే దిశానిర్దేశం చేస్తాయి. ఆంధ్రప్రభ రెండో కోవకు చెందిన అరుదైన పత్రిక. 1938 ఆగస్టు 15న మద్రాసు నగరంలో ఆవిర్భవించిన ఆంధ్రప్రభ, ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైబడిన సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది.వార్తను కేవలం సమాచారంగా కాకుండా ప్రజా చైతన్యానికి సాధనంగా, సంపాదకీయాన్ని కేవలం అభిప్రాయంగా కాకుండా సామాజిక బాధ్యతగా మలచిన పత్రికగా ఆంధ్రప్రభ తెలుగు జర్నలిజంలో చెరగని ముద్ర వేసింది. భారతీయ పత్రికారంగ చరిత్రలో సాహసోపేతమైన పత్రికాధిపతిగా పేరుగాంచిన రామనాథ్ గోయెంకా ఆధ్వర్యంలోని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సమూహం నుంచి ఈ తెలుగు దినపత్రిక వెలువడటం ఆ కాలంలో ఒక కీలక పరిణామం. రెండవ ప్రపంచ యుద్ధ మేఘాలు ఐరోపా వ్యాప్తంగా కమ్ముకుంటున్న, మరోవైపు భారత స్వాతంత్ర్యోద్యమం మహోజ్వలంగా ఉధృతమవుతున్న చారిత్రక సందర్భంలో ఆంధ్రప్రభ జన్మించింది. గ్రంథాలయాలూ, సభలూ, రాజకీయ వేదికలూ మాత్రమే కాకుండా పత్రికలే ప్రజాభిప్రాయ నిర్మాణానికి ప్రధాన సాధనాలుగా మారుతున్న కాలమది. ఆ వాతావరణంలో ఆంధ్రప్రభ ఆవిర్భావం తెలుగు ప్రజా జీవితానికి ఒక నూతన అక్షర స్వరాన్ని, వైచారిక దిశను అందించింది. 'ఆంధ్రప్రభ' అనే పేరుకూ ఒక ఆసక్తికరమైన నేపథ్యం, చారిత్రక అనుబంధం ఉన్నాయి. పత్రిక స్థాపన సమయంలో పాఠకుల నుంచి పేరును సూచించమని కోరగా బళ్లారి ప్రాంతానికి చెందిన ఒక సాధారణ పాఠకుడు 'ఆంధ్రప్రభ' అనే నామకరణాన్ని సూచించినట్లు పత్రిక చరిత్రకు సంబంధించిన ఆధారాలు పేర్కొంటున్నాయి.ఆ సూచనకు కృతజ్ఞతగా యాజమాన్యం రూ.116 బహుమతిగా అందించినట్లు నమోదైంది. పేరు వెనుక ఉన్న ఈ చిన్న సంఘటనలోనే పత్రికకు తొలిరోజు నుంచే పాఠకుడితో ఏర్పడిన ఆత్మీయ అనుబంధానికి, ప్రజాస్వామ్య దృక్పథానికి ఒక సజీవ ప్రతీక కనిపిస్తుంది.ఆంధ్రప్రభ తొలి సంపాదకుడిగా ప్రఖ్యాత జర్నలిస్ట్ ఖాసా సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. అనంతరం న్యాపతి నారాయణమూర్తి సంపాదకత్వం వహించారు.1938 ఆగస్టు 1న ఆంధ్రప్రభలో వార్తా సంపాదకుడిగా (న్యూస్ ఎడిటర్) చేరిన నార్ల వెంకటేశ్వరరావు,1942లో ప్రధాన సంపాదక బాధ్యతలు స్వీకరించి సుమారు పదిహేడేళ్లపాటు తెలుగు జర్నలిజంపై విశేష ప్రభావం చూపారు. ఆయన సంపాదకత్వం ఆంధ్రప్రభ చరిత్రలోనే కాక తెలుగు పత్రికారంగంలోనే ఒక స్వర్ణ అధ్యాయంగా నిలిచింది. శీర్షికల రచన, వార్తల ప్రాధాన్యత ఆధారంగా ప్రదర్శన, చిత్రాల వినూత్న వినియోగం,పేజీ అలంకరణ వంటి అంశాల్లో నార్ల అనేక నూతన పద్ధతులకు శ్రీకారం చుట్టారు. పత్రికా భాష గ్రాంథికం నుంచి ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా, సూటిగా, సజీవంగా ఉండాలన్న దృక్పథం ఆయన రచనా శైలిలో స్పష్టంగా ప్రతిఫలించింది. స్వాతంత్ర్యోద్యమం ఉధృతమైన దశలో పత్రిక నిర్వహణ అత్యంత సాహసంతో కూడుకున్న పని. బ్రిటిష్ పాలకుల పత్రికా నియంత్రణ చట్టాలు, నల్ల చట్టాలు, అత్యవసర సెన్సార్ ఆంక్షలు వార్తా స్వేచ్ఛకు తీవ్ర సవాళ్లు విసిరాయి. 1942 నాటి 'క్విట్ ఇండియా' ఉద్యమ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వ పత్రికా నియంత్రణకు,భావప్రకటన స్వేచ్ఛాపహరణకు నిరసనగా ఆంధ్రప్రభ కొంత కాలం పాటు ప్రచురణను స్వచ్ఛందంగా నిలిపివేసింది. ఈ సంఘటన దాని సంపాదకీయ నిబద్ధతకు, దేశభక్తికి చారిత్రక ఉదాహరణగా నిలిచింది. మైసూరు, హైదరాబాద్ సంస్థానాల్లోనూ పత్రిక ఎదుర్కొన్న నిరంకుశ ఆంక్షలు, ప్రవేశ నిషేధాలు ఆ కాలపు సంక్లిష్ట రాజకీయ వాతావరణాన్ని ప్రతిబింబిస్తాయి.అంటే ఆంధ్రప్రభ చరిత్ర కేవలం ముద్రణ యంత్రాలు, కాగితాలు, ప్రసార కేంద్రాల సాంకేతిక చరిత్ర కాదు; అది భావప్రకటన స్వేచ్ఛకోసం, ప్రజాస్వామ్య హక్కుల కోసం సాగిన నిరంతర పోరాట చరిత్ర.నార్ల వెంకటేశ్వరరావు సంపాదకత్వంలో ఆంధ్రప్రభ కేవలం వార్తాపత్రికగా మాత్రమే కాకుండా ఒక ప్రామాణిక మేధో వేదికగా ఎదిగింది. పదునైన సంపాదకీయాలు, సమకాలీన రాజకీయాలపై నిష్పాక్షిక విశ్లేషణ, ప్రజా సమస్యలపై నిర్భయ స్పందన, భాషలో నిశితమైన స్పష్టత ఆయన సంపాదక శైలికి మకుటాయమానంగా నిలిచాయి. 'అక్షరమే ఆయుధం' అనే సూక్తికి నార్ల కాలం ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చింది. పత్రికా సంపాదకుడు కేవలం వార్తలను కూర్చేవాడు కాదని, సమాజాన్ని నిలదీసి ప్రశ్నించే బాధ్యతగల ప్రజా మేధావి కావాలని ఆయన ఆచరణ నిరూపించింది.నార్ల అనంతరం నీలంరాజు వెంకటశేషయ్య, పండితారాధ్యుల నాగేశ్వరరావు తదితర మహామహుల సంపాదకత్వంలోనూ పత్రిక తన మేధో సంప్రదాయాన్ని, పత్రికా విలువలనూ నిలబెట్టుకుంది. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ రాజకీయ పటంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం, పొట్టి శ్రీరాములు అమరదీక్ష, ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం, అనంతరం విశాలాంధ్ర రూపుదిద్దుకుని ఆంధ్రప్రదేశ్ ఏర్పాటువంటి పరిణామాలు తెలుగు సమాజాన్ని లోతుగా ప్రభావితం చేశాయి. ఈ చారిత్రక ఘట్టాల మధ్య ఆంధ్రప్రభ తెలుగు ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలిచింది. మద్రాసు కేంద్రంగా ప్రారంభమైన పత్రిక క్రమంగా తెలుగు ప్రాంతాల్లో తన ప్రచురణ విస్తరణను పెంచుకుంది. 1938 నుంచి 1959 వరకు మద్రాసు నుంచే ప్రధానంగా ప్రచురితమైన ఆంధ్రప్రభ, 1960లో విజయవాడ నుంచి రెండో ఎడిషన్‌ను ప్రారంభించి పాఠకులకు మరింత చేరువైంది.1960ల తొలిదశలో చిత్తూరు ఎడిషన్ వెలువడగా,1966లో అది బెంగళూరుకు మారింది. 1977లో హైదరాబాద్ ఎడిషన్ ప్రారంభమైంది. 1985లో విశాఖపట్నం ఎడిషన్ ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర పాఠకుల నాడిని పట్టుకుంది. ఈ విస్తరణ ఆంధ్రప్రభ తన కాలానుగుణ పాఠక అవసరాలను అర్థం చేసుకున్న తీరుకు నిదర్శనం. ఆంధ్రప్రభ పాఠకాదరణకు ఆ కాలపు సర్క్యులేషన్ గణాంకాలు బలమైన సూచికగా నిలుస్తాయి. 1960ల్లో విజయవాడ, చిత్తూరు ఎడిషన్లతో కలిపి సుమారు 53,000 ప్రతుల ప్రసారం నమోదైంది. కేవలం ఒకే దశాబ్ద కాలంలో, అంటే 1970ల నాటికి విజయవాడ, బెంగళూరు కేంద్రాల నుంచి ప్రచురితమవుతూ ఈ సర్క్యులేషన్ ఏకంగా 1,16,000 ప్రతులకు చేరుకుని రికార్డు సృష్టించింది.ఆ కాలపు మందకొడి ముద్రణ సాంకేతికత,రవాణా పరిమితులు,సమాచార ప్రసారానికి ఉన్న అవరోధాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ వృద్ధి సాధారణ విషయం కాదు. పాఠకుడి విశ్వాసం సంపాదించడం, వార్తా నాణ్యతను నిలబెట్టుకోవడం, విస్తృత పంపిణీ వ్యవస్థను నెలకొల్పడం---ఈ మూడింటి సమన్వయంతోనే ఆ స్థాయి వృద్ధి సాధ్యమైంది.కాలక్రమంలో ముద్రణ సాంకేతికత రూపురేఖలు మారాయి.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

**-టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 14 :** పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మొగిలిపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కల్వకుంట్ల సుధాకర్ స్మారకార్థం సొంత నిధులతో ఏర్పాటు చేసిన రేకుల షెడ్‌ను కల్వకుంట్ల సుజిత్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, ఫిషరీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, వీడీసీ చైర్మన్ జిల్లా ప్రసాద్,మాజీ ఉప సర్పంచ్ రాములు,మాజీ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఎన్ఎస్వి అలరించిన స్వాగతోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 14 :** రామకృష్ణ విద్యాసంస్థల ఆధ్వర్యంలోని శ్రీ ఎన్ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ప్రతి విద్యార్థి జీవితంలో కీలక దశ అని అన్నారు. ఇంటర్‌లో మంచి మార్కులు సాధించడం ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం మార్కులపైనే కాకుండా, నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఇతర కళా ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ ఎన్ఎస్వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, కళాశాల అధ్యాపక, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఆగస్టు 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని భక్తుల రద్దీ పెరిగింది.ఉదయం నుండే భక్తులు గోదావరి పుణ్యస్నానాలు ఆచరించి కోటేశ్వరస్వామిని దర్శించుకొన్ని మొక్కులు తీర్చుకున్నారు. గోదావరిలో నీటిమట్టం పెరగడంతో స్నానఘట్టాలవద్ద జాగ్రత్తలు పాటించాలని ఆలయ అధికా రులు హెచ్చరికలు జారిచేస్తూ అప్రమత్తం చేశారు. అయితే నీటిలోతులోకి భక్తులు వెళ్ల కుండా ఉండేందుకు చర్యలు చేపడితే బాగుండేదని భక్తులు వాపోయారు.

## దేశానికి నిజమైన స్వాతంత్ర్యం..

# న్యాయం, భేదభావం లేని పరిపాలన అవసరం

### -80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఫ్తీ మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ సందేశం



**కరీంనగర్ :** భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 79 సంవత్సరాలు పూర్తయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా కేవలం గతంలో సాధించిన స్వాతంత్ర్యాన్ని గుర్తు చేసుకోవడం మాత్రమే కాకుండా, నేడు దేశంలోని సామాన్య పౌరుడు స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, మత స్వేచ్ఛ మరియు ప్రాథమిక మానవ హక్కులను ఎంతవరకు అనుభవిస్తున్నాడో కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం ప్రజాస్వామ్య వ్యవస్థను స్వీకరించిందని, ప్రజలు తమ ప్రతినిధులను ఓటు ద్వారా ఎన్నుకుని పార్లమెంట్, అసెంబ్లీలకు పంపే హక్కును పొందారని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, దేశంలో విద్య, వైద్యం, ఉపాధి, అభివృద్ధి, సంక్షేమం మరియు ప్రాథమిక సౌకర్యాల కోసం సమర్థవంతమైన ప్రణాళికలను అమలు చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని చెప్పారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క అసలు స్ఫూర్తిని మరింత బలోపేతం చేయడానికి గంభీరమైన సంస్కరణలు అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది వంటివని, అందువల్ల ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా మరియు విశ్వసనీయంగా ఉండటం అత్యవసరమని ముఫ్తీ గియాస్ మొహియుద్దీన్ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న అవకతవకలు, ఈవిఎంలపై వ్యక్తమవుతున్న అనుమానాలు, ఓట్ల లెక్కింపు, ఓటర్ల జాబితాల సవరణ మరియు ఇతర ఎన్నికల అంశాలపై ప్రజల్లో ఉన్న ఆందోళనలను నిర్లక్ష్యం చేయకుండా నిష్పక్షపాతంగా నివృత్తి చేయాలని ఆయన అన్నారు. ఓటర్ల జాబితాల సవరణ లేదా ఇతర ఎన్నికల చర్యల వల్ల ఏదైనా ప్రత్యేక వర్గం, ముఖ్యంగా మైనారిటీల ఓటు హక్కు ప్రభావితమవుతుందనే భావన కలగకూడదని అన్నారు. ప్రతి పౌరుడు ఎలాంటి భయం, ఒత్తిడి లేదా బెదిరింపులు లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునే పూర్తి స్వేచ్ఛ కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఏదైనా వర్గంలో భయాందోళనలు సృష్టించడం, రాజకీయ ఒత్తిడికి గురిచేయడం లేదా వారి ఓటు హక్కును ప్రభావితం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఓటును రక్షించడం, ప్రతి ఓటును న్యాయబద్ధంగా లెక్కించడం ఎన్నికల సంస్థల బాధ్యత అని అన్నారు. చట్ట పరిపాలన గురించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో చట్టం అందరికీ సమానంగా ఉండాలని ఆయన అన్నారు. మెజారిటీ మరియు మైనారిటీ వర్గాల విషయంలో చట్ట అమలులో తేడా ఉంటే, అది చట్టం యొక్క ఆధిపత్యాన్ని మరియు ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. మైనారిటీలపై జరుగుతున్నాయని వస్తున్న వివక్ష, ఏకపక్ష చర్యలు మరియు ప్రాథమిక హక్కుల హరణకు సంబంధించిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని ఆయన కోరారు. ఏ పౌరుడినీ అతని మతపరమైన గుర్తింపు లేదా విశ్వాసం ఆధారంగా లక్ష్యంగా చేసుకోకూడదని అన్నారు. నేడు దేశానికి కేవలం విదేశీ బానిసత్వం నుంచి విముక్తి మాత్రమే కాకుండా, అన్యాయం, అణచివేత, అవినీతి, లంచగొండితనం మరియు అన్యాయమైన పరిపాలనా, రాజకీయ విధానాల నుంచి కూడా విముక్తి అవసరమని ఆయన అన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన ఆదాయం వివిధ పన్నులు మరియు ఆర్థిక భారాల ద్వారా ప్రభావితమవుతోందని, అదే సమయంలో సామాన్య పౌరుడు విద్య, వైద్యం, ఉపాధి మరియు ప్రాథమిక సౌకర్యాలను పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ గురించి మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి నాణ్యమైన మరియు అందుబాటులో ఉండే విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉందని, ఉపాధ్యాయుల కొరత ఉందని, కొన్ని చోట్ల ఒకే ఉపాధ్యాయుడు అనేక తరగతులకు బోధించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం విద్యకు నిజమైన ప్రాధాన్యత ఇవ్వడం, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడం అత్యవసరమని అన్నారు. వైద్య రంగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి పౌరుడికి ప్రాథమిక వైద్య సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉండాలని అన్నారు. అయితే ఇప్పటికీ దేశంలోని అనేక గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల్లో తగిన వైద్య కేంద్రాలు, మందులు, అంబులెన్స్ వంటి ప్రాథమిక సౌకర్యాల కొరత ఉందని చెప్పారు.

కొన్ని విషాదకరమైన ఘటనల్లో ప్రజలు తమ ఆత్మీయుల మృతదేహాలను సైతం భుజాలపై మోసుకెళ్లాల్సి వచ్చిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ప్రతినిధులు స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స పొందడాన్ని ప్రాధాన్యతగా తీసుకుంటే, ఆ ఆసుపత్రుల ప్రమాణాలను మెరుగుపరచడంపై మరింత శ్రద్ధ పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. న్యాయ వ్యవస్థ గురించి మాట్లాడుతూ, కోర్టుల్లో లక్షలాది కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కొన్ని కేసుల తీర్పులు సంవత్సరాల తరబడి, కొన్నిసార్లు దశాబ్దాల వరకు వాయిదా పడుతున్నాయని అన్నారు. న్యాయం అందడంలో అసాధారణమైన జాప్యం న్యాయం యొక్క అసలు ఉద్దేశాన్నే దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను సమర్థవంతంగా నిర్వహించాలని, న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలని, సామాన్య పౌరుడికి న్యాయం చౌకగా, సులభంగా మరియు సకాలంలో అందేలా న్యాయ వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని ఆయన కోరారు. కేవలం ఆరోపణ వచ్చినంత మాత్రాన ఎవరినీ నేరస్థుడిగా పరిగణించలేమని ఆయన అన్నారు. కోర్టు తీర్పు వెలువడకముందే ఏ నిందితుడి ప్రాథమిక హక్కులను ప్రభావితం చేసే విధంగా వ్యవహరించకూడదని పేర్కొన్నారు. కేవలం ఆరోపణల ఆధారంగా ఎవరి ఇంటినైనా కూల్చివేయడం లేదా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం న్యాయ సూత్రాలకు విరుద్ధమని అన్నారు. అదేవిధంగా మూకదాడులు, చట్టవిరుద్ధ హత్యలు వంటి ఘటనలు కూడా అత్యంత ఆందోళనకరమైనవని, వాటిని అరికట్టేందుకు సమర్థవంతమైన చట్టాలు మరియు ఎలాంటి వివక్ష లేకుండా చర్యలు అవసరమని అన్నారు. మత స్వేచ్ఛ గురించి ముఫ్తీ మహమ్మద్ గియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి తన మతాన్ని ఆచరించే, దాని గురించి ప్రచారం చేసే హక్కును కల్పించిందని అన్నారు. అందువల్ల ప్రతి మతానికి చెందిన ప్రజలకు సమానమైన మత స్వేచ్ఛ మరియు రక్షణ లభించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ వ్యక్తినీ అతని మత విశ్వాసాలకు విరుద్ధమైన ఏ చర్యలోనూ బలవంతంగా పాల్గొనించ కూడదని అన్నారు. మదరసాలు, మసీదులు మరియు ఇతర మతపరమైన సంస్థలకు సంబంధించిన వ్యవహారాలను కూడా చట్టం, న్యాయం మరియు సమానమైన ప్రమాణాల ప్రకారం పరిష్కరించాలని కోరారు. మతపరమైన పవిత్రతను, మతపెద్దలు మరియు పవిత్ర వ్యక్తుల గౌరవాన్ని కూడా కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఏ మతానికి చెందిన పవిత్ర వ్యక్తుల పట్లనైనా అవమానకరమైన ప్రవర్తన సమాజంలో ఉద్రిక్తతలు మరియు ద్వేషాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. ఇలాంటి విషయాల్లో చట్టాన్ని ఎలాంటి వివక్ష లేకుండా సమర్థవంతంగా అమలు చేయాలని, తద్వారా ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా చూడాలని అన్నారు. ప్రజాస్వామ్యం యొక్క అందం భిన్నాభిప్రాయాలను సహించడం, ప్రజల గొంతును వినడం మరియు శాంతియుత నిరసన హక్కును గుర్తించడంలో ఉందని ఆయన అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేసినప్పుడు, రాజ్యాంగబద్ధమైన మరియు శాంతియుత మార్గాల్లో తమ గొంతును వినిపించే హక్కు వారికి ఉండాలని చెప్పారు. ప్రభుత్వం నిరసనకారుల డిమాండ్లను గంభీరంగా పరిగణించి వినాలి తప్ప, ఒత్తిడి లేదా భయంతో వారిని మౌనం చేయడానికి ప్రయత్నించకూడదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశాన్ని ఫాసిస్టు ధోరణులు, అన్యాయం, అణచివేత, అవినీతి మరియు లంచగొండితనం నుంచి విముక్తి చేయడానికి అన్ని న్యాయపరమైన ఆలోచనలు కలిగిన పౌరులు ఐక్యంగా, శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాల్సిన అవసరం ఉందని ముఫ్తీ మహమ్మద్ గియాస్ మొహియుద్దీన్ అన్నారు. అన్యాయం ఏ ఒక్క వర్గానికి సంబంధించిన సమస్య కాదని, మొత్తం సమాజానికి సంబంధించిన సమస్య అని, అందువల్ల దానికి వ్యతిరేకంగా గొంతెత్తడం ప్రతి బాధ్యతగల పౌరుడి కర్తవ్యమని అన్నారు. భారతదేశం యొక్క నిజమైన స్వాతంత్ర్యం అంటే ప్రతి పౌరుడు తాను సురక్షితంగా ఉన్నానని భావించే పరిస్థితి ఏర్పడటం, అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించడం, చట్టం యొక్క ఆధిపత్యాన్ని స్థాపించడం, కోర్టుల ద్వారా సకాలంలో న్యాయం అందించడం, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం, ప్రజాభిప్రాయాన్ని గౌరవించడం మరియు ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని తమ ప్రధాన ప్రాధాన్యతగా పరిగణించడం అని ఆయన అన్నారు. చివరగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 15 మనకు విదేశీ బానిసత్వం నుంచిసాధించిన స్వాతంత్ర్యాన్ని మాత్రమే గుర్తుచేయదు; దేశాన్ని అన్యాయం, అణచివేత, అవినీతి మరియు వివక్ష నుంచి కూడా విముక్తి చేయాలనే సంకల్పాన్ని పునరుద్ధరించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పౌరుడికి ఎలాంటి వివక్ష లేకుండా అందినప్పుడు, చట్టం యొక్క ఆధిపత్యం స్థిరపడినప్పుడు, ప్రజల గొంతుకు నిజమైన ప్రాధాన్యత లభించినప్పుడు మాత్రమే భారతదేశం నిజమైన అర్థంలో శాంతి, న్యాయం, సమానత్వం మరియు అభివృద్ధికి నిలయంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

# భారీగా అక్రమ మద్యం స్వాధీనం



### -ఒకరి అరెస్టు... మరొకరు పరారీ..

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 14 :** జగిత్యాల జిల్లా అబ్కారీ, మద్యపాన నిషేధ శాఖ అధికారి కే. తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ మద్యంపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీగా రుసుము చెల్లించని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ నిఘా విభాగం, జగిత్యాల జిల్లా టాస్క్ ఫోర్స్, మెట్పల్లి ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. శుక్రవారం కథలాపూర్ మండలం బొమ్మన గ్రామంలోని ఒక గాజుల దుకాణంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. అక్కడ 144 రుసుము చెల్లించని మద్యం బాటిళ్లను విక్రయిస్తుండగా వాటినిస్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయిస్తున్న గంగాధర్ గౌడ్ ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ మద్యాన్ని గంభీర్పూర్ గ్రామానికి చెందిన జివ్వాడి శ్రీనివాస్ వద్ద నుండి కొనుగోలు చేసినట్లు తెలిపాడు. వెంటనే గంభీర్పూర్ లోని జివ్వాడి శ్రీనివాస్ నివాసం, అతని గాజుల దుకాణంలో తనిఖీలు చేపట్టగా 36 రుసుము చెల్లించని పలు బ్రాండ్లకు చెందిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో గంగాధర్ గౌడ్ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయగా, ప్రధాన నిందితుడు జివ్వాడి శ్రీనివాస్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అతని కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ దాడుల్లో వృత్తాలయ అధికారి నిఘా విభాగం అధికారి నరేందర్, ఉప వృత్తాలయ అధికారి నిఘా విభాగం మజీద్. జగిత్యాల జిల్లా టాస్క్ ఫోర్స్ వృత్తాలయ అధికారి సి. హెచ్. రాజమౌళి, మెట్పల్లి వృత్తాలయ అధికారి జి. వినోద్ రాథోడ్, మెట్పల్లి ఉప వృత్తాలయ అధికారి పి. సందీప్ రావు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల బాలుర-3లో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ వితరణ




### -దాతలను అభినందించిన ప్రిన్సిపాల్ చంద్రమోహన్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 14 :** ప్రభుత్వ గురుకులాలను బలోపేతం చేయాలనే సదుద్దేశంతో, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్టీల్ వాటర్ బాటిల్స్ ను, అదే కళాశాలలో హిందీ టిజిటిగా పనిచేస్తున్న భవానీ సింగ్ అతడి సోదరుడు ఉదార హృదయంతో పంపిణీ చేయడం అభినందనీయమని ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ అన్నారు. విద్యార్థులకు అండగా నిలవాలని సంకల్పంతో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని నివారించి, ప్రతి విద్యార్థికి ఒక స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిల్ అందించాలనే నా ప్రయత్నం చాలా రోజులుగా కొనసాగుతోంది. నాప్రయత్నానికి స్పందించి, మా పాఠశాలలో పనిచేస్తున్న హిందీ టీచర్ భవానీ సింగ్, అతడి సోదరుడు కలిసి మగ్ధూమ్ పూర్ లోని లోని మైనారిటీ గురుకుల బాలుర-3 ఓకేషనల్ కళాశాలలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి సుమారు 433 స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిళ్లను, మొత్తం రూ. 51,970/- విలువతో అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ పట్ల వారు చూపించిన శ్రద్ధ సేవాభావానికి నిదర్శనం అన్నారు. కళాశాల యాజమాన్యం తరపున, విద్యార్థుల తరపున, దాతలు భవానీ సింగ్ కు, అతడి సోదరునికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు .